అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

• ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



మర్రిపాడు మండలం నందవరంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం నందవరం సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అయినా సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా అందజేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో సర్టిఫికెట్ల కోసం మండల కేంద్రాల్లోని కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని గుర్తుచేశారు. జగనన్న సురక్ష సర్వేలో నందవరం సచివాలయం పరిధిలో 802 మంది వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా, 657 మందికి పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో నూరు శాతం మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. తొలుత దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు ఒంటెద్దు కృష్ణారెడ్డి, నూనె ప్రసాద్, తదితరులు గజమాలలతో ఘనంగా సత్కరించారు. నందవరం ఫకీరులు ఖవ్వాలి పాటలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, భీమవరం సొసైటీ అధ్యక్షుడు సోమల మాధవరెడ్డి, మండల నాయకుడు కోనంకి శ్రీనివాసులునాయుడు, స్థానిక నాయకులు గాలిబోయిన రామ్మోహన్‌యాదవ్, ఖాదర్‌బాషా, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని అప్పారావుపాళెంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అప్పారావుపాళెం సచివాలయం పరిధిలో వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకున్న 484 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహసీల్దార్ లక్ష్మీనరసింహం, ఏఓ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, చంద్రా హజరత్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సంగం: మండలంలోని పడమటిపాళెం సచివాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ అశోక్, ఎంపీడీఓ గోపి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు. జెడ్పీటీసీ రావుల లక్ష్మి, సర్పంచ్‌లు కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, మానికల చందన్ కుమార్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. డీటీ ప్రవీణ్, ఇరిగేషన్ ఏఈ కృష్ణ, వెలుగు ఏపీఎం విజయలక్ష్మి, హౌసింగ్ ఏఈ కరిముల్లా, ఆర్ఐ రాజ్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలోని 3,4, 21 వార్డులకు సంబంధించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ కేవీ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జగనన్న సురక్ష సర్వేలో వివిధ సర్టిఫికెట్లకు 352 మంది దరఖాస్తు చేసుకోగా, 243 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలోని వార్డు సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిషనర్ బల్లి నాగేశ్వరరావు, ఆర్ఐ ఖాసీం, కౌన్సిలర్లు కోడూరు కౌసల్యమ్మ, సీహెచ్ కామాక్షయ్యనాయుడు, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, రిజ్వాన్, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

జలదంకి: మండలంలోని జమ్మలపాళెంలో ఎంపీడీఓ శ్రీధర్‌బాబు, జలదంకిలో తహసీల్దార్ పద్మావతి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జమ్మలపాళెం క్యాంపును కావలి డీఎల్‌డీఓ కనకదుర్గాభవాని పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలను సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, జమ్మలపాళెం సర్పంచ్ బుర్రి శ్రీవేణి, నాయకులు గుర్రం జగ్గయ్య, ఈటీపీఆర్టీ రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: మండలంలోని కొమ్మి సచివాలయంలో తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీఓ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్వేలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యారం వెంకమ్మ, వైస్‌ఎంపీపీ నాగేంద్రమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య, యరజాల మాల్యాద్రి, వాచి మాధవయ్య, తదితరులు పాల్గొన్నారు.

తడకలూరులో జగనన్న సురక్ష

దగదర్తి (కావలి): దగదర్తి మండలం తడికలూరులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ సేవలకు దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. తడికలూరు సర్పంచ్ ఆత్మకూరు గిరి నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు వరుణ్‌రెడ్డి, రమణయ్య, కాకు వెంకయ్య, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చేజర్ల(సోమశిల): అనంతసాగరం మండలం సోమశిల, పడమటికంభంపాడులో జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహించారు. సర్వేలో ప్రభుత్వ సేవలకు దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ మధుసూదన్‌రావు, ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రదీప్, ఎంపీపీ పెయ్యలసంపూర్ణమ్మ, జేసీఎస్ కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య, కత్తి లావణ్య, ఎంపీటీసీ సునీత, ఆర్ రాధ వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వరయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, కేసరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల: మండలంలోని మడపల్లి, యనమదలలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. వలంటీర్ల ద్వారా వివిధ ప్రభుత్వ సేవలకు దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి రామమనోహర్‌రెడ్డి, తహసీల్దార్ పీ రామ్మోహన్, ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా, ఎంపీటీసీ భారతి, సర్పంచ్ ఎం వెంకటమ్మ, ఎంఏఓ శశిధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పీ మాలకొండారెడ్డి, ఈఓపీఆర్డీ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుండెమడకలలో జగనన్న సురక్ష

ఉదయగిరి(వింజమూరు): వింజమూరు మండలం గుండెమడకల సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులో జెడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు. వివిధ సేవలకు దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపీడీఓ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు విశేష స్పందన

దుత్తలూరు: మండలంలోని బ్రహ్మేశ్వరం సచివాలయం పరిధిలోని ఏరుకొల్లులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ చేజర్ల జయంత్‌రెడ్డి పాల్గొన్నారు. జగనన్న సురక్షలో వివిధ సేవలకు దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీకాంతమ్మ, సర్పంచ్ బీబీజాన్, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ చేజర్ల చలమారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వాసిపల్లి వెంకటేశ్వర్లురెడ్డి, తహసీల్దార్ సోమ్లా నాయక్, ఎంపీడీఓ సాయిప్రసాద్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు సుబ్బరాయుడు, నాయకులు కరాది వెంకటేశ్వరరెడ్డి, సింగవరపు వెంకటేశ్వర్‌రెడ్డి, దుంపల వెంకటేశ్వరరెడ్డి, నూరె రమణారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీహరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వెలగపాడులో 382 సర్టిఫికెట్ల పంపిణీ

కలిగిరి: వెలగపాడులో నిర్వహించిన ఎంపీడీఓ ఆర్‌వీ కళాధర్‌రావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. వలంటీర్ల ద్వారా 385 సేవలకు ప్రజలు దరఖాస్తు చేసుకోగా, 382 సర్టిఫికెట్లను అందజేశారు. తహసీల్దార్ శ్రీరామకృష్ణ, డీటీ మురళీధర్ రాజు, సర్పంచ్‌లు దేవనబోయిన వెంకటసుబ్బయ్య, సుబ్బానాయుడు, ఎంపీటీసీ గాలి రమణయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

సీతారామపురం: మండలంలోని బసినేనిపల్లిలో తహసీల్దార్ షాజియా ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలను ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి , ఈఓపీఆర్డీ భార్గవి, వైస్‌ఎంపీపీ బసిరెడ్డి కృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చప్పిడి తిరుపతిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బాలినేని మాబయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచితంగా సర్టిఫికెట్లు అందజేశారు



ఈ ఫొటోలోని వ్యక్తి పేరు నందలపూడి హజరత్తయ్య. కలిగిరి మండలం వెలగపాడులో నివాసం ఉంటున్నారు. జగనన్న సురక్ష సర్వేలో భాగంగా గత నెల 29న హజరత్తయ్య ఇంటికి వెళ్లిన సచివాలయ సిబ్బంది వద్ద తనతో పాటు తన భార్య అనసూర్యమ్మకు జనన, ఆదాయ, నివాస, కుల ధ్రువీకరణ పత్రాల కావాలని నమోదు చేసుకున్నారు. గురువారం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో హజరత్తయ్య కోరిన సర్టిఫికెట్లను ఉచితంగా అందజేశారు.



దగదర్తి: తడికలూరులో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ తాళ్లూరు



సంగం: పడమటిపాళెంలో..



ఆత్మకూరులో...



జలదంకి: వలంటీర్లను అడిగి లబ్ధిదారుల వివరాలు తెలుసుకుంటున్న డీఎల్‌డీఓ



ఆత్మకూరురూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ కేతా



సోమశిలలో..



చేజర్లమడపల్లిలో..



దుత్తలూరు: ఏరుకొల్లులో..



సీతారామపురం: బసినేనిపల్లిలో..



కలిగిరి: వెలగపాడులో..

క్లుప్తంగా

ఎంఈఓకు సన్మానం



ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండల ఇన్‌చార్జి ఎంఈఓగా షేక్ నజీర్‌బాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు ఎంఈఓగా పనిచేస్తున్న ఆయనకు ప్రభుత్వ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మర్రిపాడు మండల ఇన్‌చార్జి ఎంఈఓగా నియమించింది. ఈ సందర్భంగా ఎంఈఓ నజీర్‌బాషా, ఎంఈఓ-2 ధనలక్ష్మిని యూటీఎఫ్ మండలాధ్యక్ష, కార్యదర్శులు పోలంరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, సుధాకర్, సీనియర్ నాయకుడు మోహన్‌ప్రసాద్, తదితరుల ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాంబశివారెడ్డి, భాస్కర్, వెంకటయ్య, శివయ్య, మస్తాన్ రెడ్డి, దావూద్, వెంగయ్య, గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ స్థలాన్ని ఆక్రమిస్తే చర్యలు



సంగం: స్థానిక తిరుమనతిప్ప వద్ద ఐటీఐకు కేటాయించిన స్థలం ఆక్రమణలపై ప్రిన్సిపల్ ఏడుకొండలు గురువారం పరిశీలించారు. రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు అక్కడికి చేరుకుని ఆక్రమణలను పరిశీలించారు. ఐటీఐ స్థలాన్ని ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జీఎంకే ట్రస్టు ఆర్థిక సాయం



ఉదయగిరి: పట్టణంలోని దిలావర్‌బాయి వీధికి చెందిన షేక్ రషీద్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని పలువురు జీఎంకే ట్రస్ట్ అధినేత, వైస్ ఎంపీపీ గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. రషీద్ వైద్యఖర్చులకు తన ట్రస్ట్ ప్రతినిధుల ద్వారా రూ.10 వేలు గురువారం అందజేశారు. ట్రస్టు ప్రతినిధులు బీ వెంకటేశ్వర్లు, జానీ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పరిశీలన



ఉదయగిరి: గండిపాళెంలోని జగనన్న కాలనీ లేఅవుట్‌లో జగనన్న పక్కాగృహ నిర్మాణాలను వైస్ ఎంపీపీ గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, హౌసింగ్ ఏఈ రామకృష్ణ గురువారం పరిశీలించారు. గృహ లబ్ధిదారులతో సమావేశమై త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణాల బిల్లులను ఎప్పటికప్పుడు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. ప్రతి శుక్రవారం సిమెంట్ పంపిణీ చేస్తామని తెలిపారు. వారి వెంట వర్క్‌ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, వీఆర్వో వెంకటేశ్వర్లు, ఇంజినీరింగ్ సహాయకుడు రవి, వలంటీర్లు, స్థానికులు ఉన్నారు.

నేటి నుంచి పొగాకు అదనపు కొనుగోళ్లు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం నుంచి అదనపు ఉత్పత్తుల కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ గురువారం తెలిపారు. 7న మర్రిపాడు, 8న తిక్కవరం, 10న పొంగూరు, 11న దుత్తలూరు, ఆదూరుపల్లి, 12న గుండెమడకల, 13న డీసీపల్లి, 14న నెల్లారుపాళెం క్లస్టర్ల పరిధిలోని రైతుల ఉత్పత్తులను కొనుగోలు చేస్తామని వివరించారు. ఒక్కో బ్యారెన్‌కు 4 బేళ్లను అనుమతిస్తామని తెలిపారు.

కలిగిరి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం నుంచి పొగాకు అదనపు కొనుగోళ్లను ప్రారంభించనున్నట్లు వేలం నిర్వహణాధికారి వీ మహేష్‌కుమార్ గురువారం తెలిపారు. 2022-23 పంట కాలానికి సంబంధించి అధికంగా పండించిన పొగాకును రైతులు ఎటువంటి అపరాధ రుసుం చెల్లించకుండానే అమ్ముకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని పొగాకు రైతులు సద్వినియోగం చేసుకుని తమ వద్ద నిల్వ ఉన్న పొగాకు బేళ్లను అమ్ముకోవాలని కోరారు.

రీ సర్వే వేగవంతం



కలిగిరి: జగనన్న శాశ్వత భూ హక్కు-భూరక్ష పథకంలో భాగంగా చేపడుతున్న భూముల రీ సర్వేను వేగవంతం చేయాలని కావలి ఆర్డీఓ శీనానాయక్ తెలిపారు. కుమ్మరకొండూరులో నిర్వహిస్తున్న భూముల రీ సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. రైతులు తమ వద్దనున్న ఆధారాలను చూపుతూ దగ్గరుండి రీ సర్వే చేయించుకోవాలని సూచించారు. సర్వే సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీరామకృష్ణ, డీటీ మురళీధర్‌రాజు ఉన్నారు.

వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎం సుదర్శన్



కావలి: వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ (వైఎస్సార్‌టీఎఫ్) రాష్ట్ర కమిటీలో కావలికి చెందిన ఎం సుదర్శన్ చోటు దక్కించుకున్నారు. కావలి మండలం డీఎస్ స్కూల్‌లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న ఎం సుదర్శన్ వైఎస్సార్‌టీఎఫ్‌లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. గురువారం జరిగిన వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో ఆయన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవడంపై పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

12న మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 12న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో మండలాభివృద్ధి చర్చించనున్నట్లు చెప్పారు. మండలాధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు.

రేపు రైతు దినోత్సవం

ఉదయగిరి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం రైతు దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఏడీఏ పీ చెన్నారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. మార్కెట్‌యార్డులో నూతనంగా నిర్మించిన అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను కలెక్టర్ హరినారాయణన్ ప్రారంభిస్తారని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఆత్మకూరు: మండల పరిధిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం పట్టుకున్నట్లు ఆత్మకూరు ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ బీ నయనతార తెలిపారు. బండారుపల్లి వద్ద నుంచి పెన్నానదిలోని ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకుని రూ.10 వేలు జరిమానా విధించినట్లు చెప్పారు. ఒకసారి పట్టుబడిన ట్రాక్టర్ మరోసారి పట్టుబడితే రూ.20వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఆమె వెంట ఎస్‌ఈబీ సిబ్బంది ఉన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

ఉదయగిరి: తమకు రక్షణ కల్పించాలని ఓ ప్రేమజంట గురువారం సాయంత్రం ఉదయగిరి పోలీసులను ఆశ్రయించింది. పట్టణంలోని షబ్బీర్ కాలనీకి చెందిన షేక్ రంతుల్లా, మండలంలోని జీ చెరువుపల్లికి చెందిన శ్రీలత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. తమ వివాహానికి పెద్దలు అంగీకరించడం లేదని, తమకు పెద్దల నుంచి రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించారు. ఇరువురు మేజర్లు కావడంతో పోలీసులు తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

పంచముఖ శక్తి గణపతికి విశేష పూజలు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): సంకటహర చతుర్థిని పురస్కరించుకుని డీసీపల్లిలోని పంచముఖ శక్తి గణపతి ఆలయంలో గురువారం విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన రమణారెడ్డి, సుధమ్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

రెవెన్యూ, హౌసింగ్‌పై ప్రత్యేక దృష్టి

• ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: రెవెన్యూ, హౌసింగ్ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో సొంతిల్లు లేని ప్రతిఒక్కరికీ గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మండలంలోని జగనన్న కాలనీల్లో 1150 మందికి పక్కాగృహాలు మంజూరు చేయగా, 1023 మందికి గృహాలను రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెవెన్యూ, హౌసింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినందున మండలంలోని సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష కార్యక్రమాలతో ప్రజల సమస్యలను పరిష్కరించామన్నారు. ప్రతి వలంటీర్ ఇంటింటికి వెళ్లి రెవెన్యూ, హౌసింగ్ సమస్యలను గుర్తించి మండలాధికారులకు అందజేయాలన్నారు. వాటిని డిసెంబర్ నాటికి పూర్తిగా పరిష్కరించాలన్నారు. ఏఎస్‌పేట, మర్రిపాడు, చేజర్ల మండలాల్లో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పాఠశాలల్లో డ్రాపౌట్స్‌ను నివారించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పోషకాహారం కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, తహసీల్దార్ ఏవీ రమణరావు, ఎంపీడీఓ భాస్కర్, తోగట వీర క్షత్రియ డైరెక్టర్ ముప్పూరి ఆదిలక్ష్మి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

ఆత్మకూరు: నియోజకవర్గంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన పట్టణంలోని తన కార్యాలయంలో వైఎస్సార్ జయంతి ఏర్పాట్లపై వైఎస్సార్‌సీపీ నాయకులతో సమీక్షించారు. ఆత్మకూరులో మున్సిపల్ బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

రేపట్నుంచి మున్సిపల్ బస్టాండ్‌లోకి బస్సులు

వైఎస్సార్ జయంతి రోజు నుంచి మున్సిపల్ బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సులు వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఆటోలు , చిరువ్యాపారుల తోపుడు బండ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, ఎస్సైలు ముత్యాలరావు, రాజేష్‌కు సూచించారు. ఏడీఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో రూ.40 లక్షలతో డిజిటల్ లైబ్రేరీని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్య, చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్‌చైర్మన్లు కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎన్ ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంగం : గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా సంగంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం పర్యటించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఖాదర్‌బాషా కుటుంబ సభ్యులు ఆదుకోవాలని కోరగా, ఎమ్మెల్యే రూ.50వేలు అందజేసి మానవత్వం చాటుకున్నారు. జెడ్పీటీసీ రావుల లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, నాయకులు కే రఘునాథరెడ్డి, కే రవీంద్రరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పీ శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీవేణు, నయీమున్నీసా, ఎం వాసుదేవరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో టీచర్ల కొరత లేదు

• డీఈఓ గంగాభవాని



సంగం : జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నారని, ఎక్కడా టీచర్ల కొరత లేదని జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవాని తెలిపారు. సంగం మండలం గాంధీజనసంఘం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాబోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. మనబడి నాడు నేడు పనులను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ప్రతిరోజు విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విద్యాకానుక కిట్లను ప్రతి పాఠశాలకు పూర్తిస్థాయిలో అందించామని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలకు వచ్చే విషయంలో ఉపాధ్యాయులు చొరవ చూపాల న్నారు. ఆమె వెంట ఎంఈఓ జానకిరాం, మల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

రేపు చండీ హోమం

ఉదయగిరి: ఉదయాద్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం మహాన్యాసపూర్వక ఏకాదశ, నవ చండీ పారాయణ సహిత చండీ హోమం నిర్వహించనున్నట్లు ఆ సంఘ అధ్యక్షుడు ఎస్‌వీఎస్ వరప్రసాద్ గురువారం తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

• కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



వైద్యసేవలపై రోగులను ఆరాతీస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచించారు. అల్లూరు ప్రభుత్వాస్పత్రిని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను వైద్యసేవలపై ఆరాతీశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అల్లూరు ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించడంతో ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. గతంలో రోజుకు 30 ఓపీలు వస్తుండగా, ప్రస్తుతం ఓపీలు 250కు పెరిగాయన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నందున, అందుకనుగుణంగా వైద్యులు రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



అల్లూరులో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి



కావలి: జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించి మాట్లాడుతున్న పందిటి కామరాజు

అల్లూరు: మాజీ ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కావలి: ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ట్రంక్‌రోడ్డులోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు పందిటి కామరాజు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కావలి ఎంపీపీ కొండమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కనమర్లపూడి వెంకటనారాయణ, నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, షేక్ షాహుల్ హమీద్, నాగేశ్వరమ్మ, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.